మహాశివరాత్రి ఉత్సవాలకు రండి

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రసాదం అందిస్తున్న రాసాల నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 31 : భువనగిరి మండలంలోని వడాయి గూడెంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని శివాలయ చైర్మన్ రాసాల నర్సింహ బుధవారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహస్వామి కండువాను కప్పి ప్రసాదాన్ని అందజేశారు. గ్రామంలో మూడ్రోజుల పాటు ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, శివ పార్వతుల కల్యాణంలో పాల్గొనాలని కోరారు.

అడ్డగూడూరులో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

గ్రామాల అభివృద్ధికి కృషి

● ఎంపీపీ అంజయ్య

అడ్డగూడూరు, జనవరి 31 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మండలకేంద్రంలో నిర్మించిన సీసీ రోడ్లను సర్పంచ్ బాలెంల త్రివేణితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, వార్డు సభ్యులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, రేవతి, కరుణ, ముత్తయ్య, నాయకులు పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, గురుమూర్తి పాల్గొన్నారు.

హన్మాపురంలో కూలీల హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

కూలీలందరికీ ఉపాధి కల్పించాలి

● ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 31 : గ్రామాల్లో కూలీలందరికీ ఉపాధి కల్పించాలని ఎంపీడీఓ జి.నరేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని హన్మాపురంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పారదర్శకంగా పనులను నిర్వర్తించాలని, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అనంతరం మన్నెవారిపంపు, వడపర్తి, అనంతారం గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు.

బస్‌స్టాప్‌ను ప్రారంభించిన జడ్పీటీసీ గోలి ప్రణీత, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి

ఇసురాయిపల్లికుంటలో బస్‌స్టాప్ ప్రారంభం

బీబీనగర్, జనవరి 31 : మండలంలోని ఇసురాయిపల్లికుంటలో 4వ వార్డు సభ్యుడు నెల్లుట్ల ప్రశాంతీశ్రీశైలం సహకారంతో ఏర్పాటు చేసిన బస్‌స్టాప్‌ను జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అదేవిధంగా వార్డులోని హనుమాన్‌టెంపుల్, పోచమ్మ గుడి, కట్ట మైసమ్మ ఆలయ ప్రాంగణాల్లో మినీ వాటర్ ట్యాంక్‌లను నిర్మించడంతో పాటు ఐదు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. వార్డులో పలు అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించినందుకు గ్రామస్తులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్, ఉప సర్పంచ్ ఎండీ దస్తగిరి, వార్డు సభ్యులు పొట్ట అంజి, మంగ లతాలింగేశ్, నర్రోళ్ల రాజు, నెల్లుట్ల సుధాకర్, సత్తయ్య, బస్వరాజ్, లక్ష్మయ్య, బాలనర్సింహ, భాస్కర్, గణేశ్, రాజు పాల్గొన్నారు.

వెల్లంకిలో కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న మేడి ప్రియదర్శిని

గ్రామీణ గ్రంథాలయాల ఆధ్యుడు కూరెళ్ల

● బీఎస్‌పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని

రామన్నపేట, జనవరి 31 : గ్రామీణ గ్రంథాలయాల ఆధ్యుడు కూరెళ్ల విఠలాచార్య అని బీఎస్‌పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. కూరెళ్లకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమె బుధవారం మండలంలోని వెల్లంకిలో కూరెళ్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత ఇంటిని 2లక్షల పుస్తకాలతో గ్రంథాలయంగా మార్చి గ్రామాల్లో గ్రంథాలయాలకు ఆజ్యం పోశారని కొనియాడారు. కార్యక్రమంలో మేడి సంతోష్, జోగు శేఖర్, ఎడ్ల విజయ్, గూని రాజు, నకిరేకంటి నర్సింహ, బందెల అనిత, రాజాలింగం, నవీన్ పాల్గొన్నారు.

రాంపూర్ కేజీవీబీలో స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి, జనవరి 31 : మండలంలోని రాంపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయుల పాత్రల్లో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ఎన్నికల హామీలను అమలు చేస్తాం

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

● ఎల్లంబావిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన


ఎల్లంబావిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, జనవరి 31 : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లంబావి, ఖైతాపురంలో రూ.18లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కాట్రేవు గ్రామంలో బ్రిడ్జి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, సుర్కంటి రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గొర్రెల మార్కెట్ యార్డ్ ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణంలోని వలిగొండ రోడ్డు సమీపంలో రూ.50లక్షలతో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ షెడ్‌ను బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖాజీపేటలో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన వసతులు

● ఎంపీపీ సుధీర్‌రెడ్డి

బొమ్మలరామారం, జనవరి 31 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖాజీపేటలో మన ఊరు-మన బడి పథకం కింద రూ.11.65లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పల్లెపాటి సంపూర్ణ, ఎంఈఓ కృష్ణ, ఉపాధ్యాయులు జయలక్ష్మి, మీనాదేవి, ఎస్ఎంసీ చైర్మన్ రాంపల్లి సంధ్య, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కొడిమాల శ్యామ్‌సుందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలి

మోటకొండూర్, జనవరి 31 : కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని వైద్య సిబ్బంది కోరారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై వైద్య సిబ్బంది, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీబీనగర్ ఆరోగ్య కేంద్రంలో రోగుల వివరాలు తెలుసుకుంటున్న సర్పంచ్ భాగ్యలక్ష్మి

ఆరోగ్య ఉపకేంద్రం పరిశీలన

బీబీనగర్, జనవరి 31 : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మీశ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ దస్తగిరి, వార్డు సభ్యులు బేండె ప్రవీణ్, పొట్ట అంజి, మంగ లతాలింగేశ్, గోరుకంటి సత్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 31 : ఈనెల 2న భువనగిరిలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశం కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కార్యక్రమానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 31 : మండలంలోని పల్లెర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల సహదేవ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతుండగా.. 2004-2005 సంవత్సరంలో పదో తరగతి మిత్రులు బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, మత్స్యగిరి పాల్గొన్నారు.


బాల్‌నర్సింహ కుటుంబసభ్యులకు బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

కార్యకర్తల అండగా బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

తుర్కపల్లి, జనవరి 31 : పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పల్లెపహాడ్‌కు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దేశపాండ్యి బాల్‌నర్సింహ మృతి చెందగా.. పార్టీ సభ్యత్వ బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్ మృతుడి భార్య శ్యామలకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి శ్రీశైలం, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

● ఎంపీపీ సుశీల, జడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్

తుర్కపల్లిలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ సుశీల, జడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్

తుర్కపల్లి, జనవరి 31 : గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు అందించిన సేవలు మరువలేనివని ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, జడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్ అన్నారు. బుధవారం మండల పనిషత్ కార్యాలయంలో పదవీ కాలం పూర్తయిన 31 మంది సర్పంచ్‌ను సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను అర్హులకు అందించడంతో పాటు గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ దేశ్యా, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, పలుగుల నవీన్‌కుమార్, ఎంపీటీసీలు గిద్దె కర్ణాకర్, మోహన్‌బాబు, బొరెడ్డి వనజ, ప్రతిభారాజేశ్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లను ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్ సన్మానించి మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కొత్తజాల పాలకవర్గాన్ని బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు ధర్మేందర్‌సింగ్, గోపిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్‌లో వార్డు సభ్యులను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలే మల్లేశం, నాయకులు పరశురాములు, శంకర్, అంజయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని జైకేసారంలో పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరపూరి సైదులు, ఎంపీటీసీ మండుల శ్రీశైలం, ఉప సర్పంచ్ బండిమీది యమునాయాదగిరి, వార్డు సభ్యులు మాదగోని శేఖర్, పల్లె మధు, కృష్ణ, పల్లె శ్రీకాంత్, శారదాభిక్షమాచారి, నక్క లక్ష్మయ్య, జిడ్రు సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండలో పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫక్కీరు లావణ్యాదేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ కిషన్, ఉప సర్పంచ్ బుగ్గ భాగ్యమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాలలో ఆత్మీయ విడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్‌గౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని తాజ్‌పూర్‌లో పంచాయతీ పాలకవర్గాన్ని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ సన్మానించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజాపేట : కొత్తజాల పాలవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం) పల్లెపహాడ్‌లో..

భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్

బొమ్మలరామారం : మర్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో..

భూదాన్‌పోచంపల్లి : గౌస్‌కొండలో..

మోటకొండూర్ : మండల కేంద్రంలో కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీలత

భూదాన్‌పోచంపల్లిలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గద్దర్‌కు నివాళి

వలిగొండ, జనవరి 31 : విప్లవ కవి, రచయిత, గాయకుడు గద్దర్ 75వ జయంతిని మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తాలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొత్త రాంచందర్, మామిండ్ల రత్నయ్య, పెరుమాండ్ల యాదగిరి, సాయిని యాదగిరి, ఆకుల వెంకటేశం, చిలుగూరి సత్తిరెడ్డి, సత్తయ్య, శ్రీను, అచ్చయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని టైఅండ్ డై చేనేత ఫంక్షన్ హాల్‌లో గద్దర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మీసాల గణేశ్, నల్ల లక్ష్మణ్, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గుండెల లింగస్వామి, రాసాల వినోద్‌యాదవ్, పిట్టల శ్రీనివాస్, నకిరేకంటి సతీశ్, జల్ల వెంకటేశం, కాసర్ల రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్, జనవరి 31 : చౌటుప్పల్‌లోని బంగారిగడ్డ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

● ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు

దాతారుపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జనవరి 31 : ప్రతి ఒక్కరూ పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దాతారుపల్లిలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులను ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరగాని చిన్నపుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అనూరాధ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని జంగారెడ్డిపల్లిలో పౌరహక్కుల దినోత్సవాన్ని తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ, ఆర్ఐ మనోహర్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని రాగిబావిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేశ్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఆర్ఐ దాసరి శ్రీనివాస్, ఏఎస్ఐ ప్రభాకర్‌నాయకుడు, ఎస్సీ సంక్షేమాధికారి ప్రసన్న, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వాతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరులో పౌర హక్కుల దినోత్సవ నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ వీరాబాయి, సర్పంచ్ యాకరి రేణుకానర్సింగ్‌రావు, ఎంపీటీసీ బొచ్చు శంకరమ్మాకిష్టయ్య, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ వట్టిపల్లి హంసబాలరాజు, ప్రత్యేకాధికారి రెక్కల శైలజ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాముకుంట్ల బసవయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని ఆరెగూడెంలో పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్ మారబోయిన సిద్ధులు, ఏఓ సుజాత పాల్గొన్నారు.

నాసిరకంగా డివైడర్ నిర్మాణ పనులు : సీపీఎం

రామన్నపేట, జనవరి 31 : పట్టణంలో డివైడర్ పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని సీపీఎం నాయకులు అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో డివైడర్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహాచారి, గాదె నరేందర్, నీల అయిలయ్య, గొరిగె సోములు, మునుకుంట్ల లెనిన్, పిట్టల శ్రీను ఉన్నారు.

రామన్నపేటలో డివైడర్ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మాట్లాడుతున్న తాసీల్దార్ అంజిరెడ్డి

మూఢనమ్మకాలను వీడాలి

● తాసీల్దార్ అంజిరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 31 : సమాజంలో అంటరానితనం, మూఢనమ్మకాలను వీడాలని తాసీల్దార్ అంజిరెడ్డి సూచించారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రామచంద్రాపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ భువనగిరి శ్రీనివాస్‌గౌడ్, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 31 : పట్టణంలోని చేనేత డైహౌస్ భవనంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్, ఉపాధ్యక్షుడు రుద్ర చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆడెపు అరవింద్, ధర్మేందర్, జగదీశ్, మహేశ్, శ్రీను, సాయితేజ, శివశంకర్, ఉదయ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు